క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

రామన్నపేట : రామన్నపేట తహసీల్దార్‌గా లాల్‌బహదూర్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తాత్కాలిక తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన అశోక్‌రెడ్డి రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ శివగణేష్, సీనియర్ సహాయకులు గాలయ్య పుష్పగుచ్ఛం అందజేశారు.
గుండాల : గుండాల తహసీల్దార్‌గా కిరణ్మయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆమె వెంట డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం తహసీల్దార్‌గా కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రీనివాస్‌రాజు బదిలీ వెళ్లారు.
మోటకొండూర్: మోటకొండూర్ తహసీల్దార్‌గా శాంతిలాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన జ్యోతి బదిలీపై వెళ్లగా వనపర్తిలో విధులు నిర్వహిస్తున్న శాంతిలాల్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

కరపత్రం ఆవిష్కరణ

ఆలేరురూరల్ : సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని పట్టణ కేంద్రంలోని వీఆర్ కళాశాల ఆవరణలో బుధవారం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగరాజు, రాజు విక్రమ్ వెంకటేష్ కళ్యాణ్, విజయ్ సుమలత పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లు యాదగిరి, మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం పరిశీలించారు. వారి వెంట గణేష్, గర్దాసు లక్ష్మి పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి

మోత్కూరు : మెప్మా పథకం కింద పని చేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు వేతనాలు పెంచాలని కోరుతూ బుధవారం మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు హైదరాబాద్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు పోచం పద్మావతి, బీసు రాజేశ్వరి, సునీత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో మూడు చోరీలు

భువనగిరి రూరల్/క్రైం : గుర్తుతెలియని వ్యక్తులు భువనగిరి పట్టణంలోని వేర్వేరు చోట్ల చోరీకి పాల్పడ్డారు. మంగళవారం అర్ధరాత్రి బస్టాండ్ ప్రాంగణంలోని శివ ఉడిపి హోటల్ షటర్‌ను పగులగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు సీసీ కెమెరాల డీవీఆర్‌ను ఎత్తుకెళ్లారు. అలాగే కౌంటర్‌ను ధ్వంసం చేసి అందులో నగదు దోచుకెళ్లారు. బుధవారం ఉదయం షాపు తెరిచేందుకు నిర్వాహకులు రాగా చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. గత నెల 5న ఇదే హోటల్‌లో జరిగిన చోరీలో రూ.60వేలను అపహరించారు. అలాగే బస్టాండ్ పేపర్ స్టాల్ వద్ద యజమాని శ్రీశైలంను మైమరపించి కౌంటర్‌పై ఉన్న స్మార్ట్ ఫోన్ దొంగిలించారు. ఏరియా ఆస్పత్రిలో రూ.15వేల విలువ చేసే జనరేటర్ బ్యాటరీని ఎత్తుకెళ్లారు.

స్పృహతప్పి రోడ్డుపై పడిపోయిన వృద్ధుడు

- అనాథాశ్రమానికి తరలింపు

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని వంజరివాడకు చెందిన కుచ్చుల మల్లయ్య బుధవారం రాత్రి రోడ్డుపై స్పృహతప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులుకు సమాచారమిచ్చారు. ఆయన అక్కడకు చేరుకుని విచారణ చేయగా.. మల్లయ్యకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆయనకున్న ఇద్దరు కుమారులకు రెండెకరాల చొప్పున పంపిణీ చేశాడు. కుమారులు నెలకు ఒకరు చొప్పున ఆయన పోషణ బాధ్యతలు తీసుకోవాలి. అయితే ఇద్దరిలో ఒక కుమారుడు పోషణ బాధ్యత చూడకపోవడంతో రోడ్డుపైనే ఉన్నాడు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోవడంతో ప్రాథమిక చికిత్స అనంతరం రాయిగిరిలో ఉన్న సహృదయ అనాథాశ్రమంలో ఉంచామని, గురువారం సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు సైదులు తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

చౌటుప్పల్ : చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీఐ దేవేందర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



మోటకొండూర్: బోనాలు ఎత్తుకుని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

సాక్షి నెట్‌వర్క్ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెకు పలువురు మద్దతు తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమ స్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.

రైల్వే అండర్‌పాస్‌కు మరమ్మతులు

- అర్బన్‌కాలనీలో కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న రైల్వే అండర్‌పాస్
- మరమ్మతులకు రూ.30లక్షలు మంజూరు
- ముమ్మరంగా సాగుతున్న పనులు
- అందుబాటులోకి వస్తే కాలనీవాసులకు తీరనున్న రైల్వే గేట్ సమస్య

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీవాసులకు ఉన్న రైల్వే గేట్ సమస్య త్వరలో తీరనుంది. రైల్వేగేటు కారణంగా కాలనీవాసులు పట్టణంలోకి రావాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. అయితే స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చొరవ తీసుకుని హెచ్ఎండీఏ నిధులు నుంచి కిసాన్ నగర్ నుంచి అర్బన్‌కాలనీకి రోడ్డు వేయించారు. దీంతో కాలనీలో రహదారి సమస్య కొంతమేరకు పరిష్కారమైంది. ఇటీవల రైల్వే స్టేషన్ సమీపంలో మదర్‌డెయిరీ కార్యాలయం ఎదుట నిరుపయోగంగా ఉన్న రైల్వే అండర్‌పాస్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు.



మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రూ. 30లక్షలతో మరమ్మతులు..

అర్బన్ కాలనీలో కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న రైల్వే అండర్‌పాస్ మరమ్మతులకు పట్టణ ప్రగతి నుంచి రూ. 30లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో రూ. 5లక్షలతో 10 మీటర్లు వెడల్పు, 45 మీటర్లు పొడవు గల సీసీ రోడ్డు వేస్తున్నారు. దీంతో పాటు అండర్‌పాస్‌కు ఇరువైపులా రూ.25లక్షలతో డ్రెయినేజీ నిర్మాణం పనులకు కేటాయించారు. ఇప్పటికే సీసీరోడ్డు పనులు పూర్తికాగా ప్రస్తుతం అండర్‌పాస్‌కు ఇరువైపులా నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులు సాగుతున్నాయి. ఈ రైల్వే అండర్‌పాస్ అందుబాటులోకి వస్తే అర్బన్ కాలనీవాసులకు రైల్వే గేట్ ఇబ్బందులు శాశ్వతంగా తొలగనున్నాయి. దీంతో ఈ ప్రాంతంలో రైలు పట్టాలు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తగ్గనున్నాయి.

త్వరలో అందుబాటులోకి తెస్తాం



రైల్వే అండర్‌పాస్ మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం సీసీరోడ్డు పనులు పూర్తి చేశాం. అర్బన్‌కాలనీ నుంచి సంజీవ నగర్ వరకు డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు ప్రతిపాదించడం జరిగింది. ప్రస్తుతం ఆ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. త్వరలో రైల్వే అండర్‌పాస్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

– నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ భువనగిరి

వైద్యరంగానికి ప్రభుత్వం పెద్ద పీట

బీబీనగర్: వైద్యరంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండలానికి నూతనంగా వచ్చిన 108,102 వాహనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద వాడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. అనంతరం బీబీనగర్ పెద్ద చెరువు అలుగును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, డీహెంఎచ్‌ఓ మల్లిఖార్జున్, ఎంపీడీఓ శ్రీవాణి, పీహెచ్‌సీ వైద్యులు యాదగిరి పాల్గొన్నారు.



అంబులెన్స్ వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు పీఏసీఎస్‌లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జూలూరు పీఏసీఎస్‌లో అక్రమాలకు పాల్పడ్డారని అధికారుల విచారణలో తేలినా ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నెల 5న మరోసారి పీఏసీఎస్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడురు అంజిరెడ్డి, లింగారెడ్డి, జ్యోతి, రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, బుచ్చిరెడ్డి, మంచాల మధు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

మోత్కూరు : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ మంగమ్మ, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్ఏ వెంకన్న, అంగన్‌వాడి టీచర్లు సునీత, భారతి, నిర్మల, సరస్వతి, జయశ్రీ, శశికళ, సంగీత, శ్రీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని పల్లెర్ల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్‌లు అండాలు, భాగ్యమ్మ, మాధవి, ఆరోగ్య కార్యకర్త జయలక్ష్మి, ఆశ కార్యకర్త చంద్రకళ పాల్గొన్నారు.



మోత్కూరు : ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్, పీహెచ్‌సీ సిబ్బంది

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్ వాడీ టీచర్ షాహెదాబేగం, శోభారాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

బీబీనగర్: కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పంజాల రామాంజనేయులుగౌడ్ అన్నారు. వలిగొండ మండలానికి చెందిన బీఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు బుధవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్లో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రమోద్‌కుమార్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, అనంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరినవారితో రామాంజనేయులు గౌడ్

దాతల సహకారం అభినందనీయం



డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్

రాజాపేట : పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తహసీల్దార్ రవికుమార్, సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. మండలంలోని రఘునాథపురం ప్రాథమిక పాఠశాలకు విజయ డయాగ్నస్టిక్ సెంటర్ సహకారంతో రూ. 30లక్షల నిధులతో ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఛైర్మన్ డాక్టర్ సురేందర్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సుస్మితారెడ్డి, డాక్టర్ నర్సింహ్మారావు, సీఎఫ్ఓ అన్నరావు, కార్యదర్శి కల్లూరి వెంకటరమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పీ మాధవరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటలో కలుపు నివారణ చర్యలు పాటించాలి



పత్తి పంటలో కలుపుతీస్తున్న విద్యార్థినులు

ఆలేరురూరల్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో రైతుల పత్తి పంట పొలాన్ని సందర్శించారు. పత్తి పంటలో కలుపు నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు తేజశ్రీ, రాధమ్మ, దీపిక, శ్రీస్టెఫి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని పద్మానగర్‌కు చెందిన మైల మల్లేశ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గణేశ్, నవీన్, అశోక్, సాయి, నితిన్, శ్రీకాంత్, ప్రశాంత్, రాజు, వెంకటేశ్, జంగయ్య, కృష్ణయ్య, ఆనంద్, వీరేశ్, రమేశ్, హరిశంకర్, యాదమ్మ, వెంకటమ్మ, సువర్ణ, చంద్రకళ, లక్ష్మి, అనసూయ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.
వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎంపీపీ నూతి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బాలాచారి, విట్టల్, వెంకటేష్, శ్రీను, పరిపూర్ణాచారి, ఎండీ ఖుర్షీద్ ,విష్ణు చారి, నవీన్, శ్రీకాంత్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పుతున్న అనిల్‌కుమార్ రెడ్డి

వైకుంఠధామం నిర్మాణంపై విచారణ చేపట్టాలి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రూ. కోటి వ్యయంతో చేపట్టిన వైకుంఠధామం నిర్మాణ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. మోత్కూరు బిక్కేరు చెంతన నూతనంగా నిర్మించిన వైకుంఠదామం నిర్మాణం పనులను బుధవారం అఖిలపక్షం నాయకులు సందర్శించి పరిశీలించారు. వైకుంఠధామంలో నిర్మించిన సీసీ పనులు నాసి రకంగా ఉన్నాయన్నారురు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, గుండగోని రామచంద్రు గౌడ్, బొల్లు యాదగిరి, బయ్యని రాజు, దామరోజు సత్యనారాయణచారి, కొంగరి బాలరాజు, కారుపోతుల వెంకన్న, ఎం.డి.గాలిబ్, బందెల రవి, అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా మహా చండీయాగం



పూజలు చేస్తున్న మహేందర్‌రెడ్డి దంపతులు

యాదగిరిగుట్ట: ప్రజల సుఖ సంతోషాలను కోరుతూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దంపతులు చేపట్టిన మహా చండీ యాగం కొనసాగుతోంది. బుధవారం కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి పాండురంగశాస్త్రీ, సుబ్రహ్మణ్య సిద్ధాంతి సమక్షంలో విష్ణుమూర్తి నక్షత్రమైన శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ సంపుటిత సుదర్శన హోమం, మహాలక్ష్మి సంపుటిత చండీ యాగాన్ని రెండు వేల తామరపూలు, పెరుగు, తేనె, నెయ్యితో పూజలు చేశారు.

'కాంగ్రెస్ టికెట్ నాకే వస్తుంది'

రామన్నపేట : నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ నాకే వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ధీమా వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. 2019 నుంచి టీపీసీసీ ఇచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని ముందుండి నడిపించానని తన విధేయతను గుర్తించి అధిష్టానం తనకు తప్పకుండా టికెట్ ఇస్తుందని తెలిపారు. ఆయనవెంట పీసీసీ మెంబర్ సుంకరబోయిన నర్సింహయాదవ్, సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దీన్, బొడ్డు శంకరయ్య, మేడి శంకర్,సుదర్శన్, జంగయ్య, మహబూబ్‌అలీ, లింగస్వామి, ఆవుల వేణు, మహబూబ్‌అలీ ఉన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు క్లెం కృష్ణ డిమాండ్ చేశారు. క ల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కన్వీనర్ గుండు వెంకటేష్, ముద్దసాని ఉపేందర్, గోపగాని రాజు, గంధమల్ల బాలయ్య, చిత్తర్ల శ్రీను పాల్గొన్నారు.
ఆలేరురూరల్ : గీత వృత్తిదారులకు గుర్తింపుకార్డులు అందజేయాలని గీత పనివారల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు అయిలి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మికులకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఇద్రీస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, జానమ్మ, జంగ సరళ, పూలమ్మ, నీలమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.
చౌటుప్పల్ : గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ ఇబ్రహీంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె శేఖర్, నీళ్ల భిక్షపతి, రాములు, రాము, నర్సింహ, తిరుమలేష్ పాల్గొన్నారు.
రామన్నపేట : గీతకార్మికుల సమస్యలు పరిష్కరించాలని గీత పనివారల సంఘం మండల అధ్యక్షుడు గంగపురం వెంకటయ్య కోరారు. గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పలు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత వృత్తిదారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని రూ.5లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలగోని మల్లయ్య, లగ్గోని యాదయ్య, కూనూరు సుధాకర్, హరిబాబు పాల్గొన్నారు.



రామన్నపేట : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గీతపనివారల సంఘం నాయకులు

బొమ్మలరా మారం : గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గీత పనివారల సంఘం మండల అధ్యక్షుడు జగ్గర్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం డిప్యూటీ తహసీల్దార్ కేవి రామానుజ చార్యులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అన్నెమైన వెంకటేష్, వడ్లకొండ భారతమ్మ, జహంగీర్, జయమ్మ,అనసూయ, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.
మోటకొండూర్: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొలగాని సత్యనారాయణ గౌడ్, తొండల ఆగయ్య, సుదగాని వెంకన్న, బొడిగె దర్శన్, గాజుల బాలరాజు, గడ్డం అంజయ్య, గాదగాని మాణిక్యం, లోడె యాదగిరి, గాజుల దామెదర్, నర్సింహులు, తండ రాములు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలి

మోత్కూరు : గీత కార్మికులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అన్నారు. గీత పనివారల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, ఉపాధ్యక్షుడు మొదెళ్ల కృష్ణ, కమిటీ సభ్యులు అన్నెపు వెంకన్న, ఎడ్ల రామచంద్రం, బైరు భిక్షం , బైరు లింగయ్య, పుల్కరం మల్లేష్, మొదెళ్ల యాకు, అన్నెపు శ్రీరాములు, మల్లెబోయిన అంజయ్య, గంగదేవి మహేష్, మల్లెబోయిన బుచ్చయ్య, సోమయ్య, భాస్కర్ పాల్గొన్నారు.
సంస్థాన్ నారాయణపురం: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ పల్లవి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతి ఇచ్చిన వారిలో యాదయ్య, తండ యాదయ్య, శ్రీనివాస్‌లు, స్వామి, నర్సింహ, ముత్యాలు, శ్రీరాములు, యాదయ్య, బాలరాజు పలువురు నాయకులు తదితరలు పాల్గొన్నారు.
అడ్డగూడూరు : గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అన్నారు. గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు వినత్రిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టు పైనుంచి పడిన మృతి చెందిన గీత కార్మికుడికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం నాయకులు అన్నెపు వెంకన్న, పల్సం వెంకటయ్య, నర్సింహ, సత్తయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న శ్రీహరి అయ్యంగార్

భూదాన్‌పోచంపల్లి : శిక్షణ తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని మానిటరింగ్ అధికారి శ్రీహరి అయ్యంగార్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ మండల స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు చదవడం, రాయడం, గణితం, భాషా సామర్థ్యాలు సాధించేలా బోధించాలని అన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, మండల నోడల్ అధికారి ప్రభాకర్, కోర్సు ఇంచార్జ్ ఇ. శ్రీనివాస్‌రెడ్డి, రవికాంత్, బ్రహ్మచారి, విజయలక్ష్మి, రాజేశ్వరీ, రాంరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతరం, తాజ్‌పూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రోటరీ క్లబ్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి సహకారంతో 120 సైకిళ్ల పంపిణీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పక్కిరు కొండల్ రెడ్డి, క్లబ్ డైరెక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఎస్వీ రాంప్రసాద్, నిమ్మయ్య, బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, అనీఫ్ మెహమాన్, మల్లేశం, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకోవాలి

చౌటుప్పల్: ప్రజలంతా ఐక్యంగా ఉండి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని నేలపట్ల గ్రామం ఎస్సీ కాలనీలో రూ.5లక్షల ఎమ్మెల్సీ సీడీపీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు, రూ.లక్షతో చేపట్టిన హైస్కూల్ ప్రహరీ నిర్మాణ పనులు, ఎంపీటీసీ నిధులు రూ.2లక్షలతో పద్మశాలీ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం వారు ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక, హైస్కూల్ పాఠశాలల విద్యార్థులతో మాట్లాడారు. లక్కారంలోని మోడల్ స్కూల్‌ను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. వారి వెంట సర్పంచ్ చౌట వేణుగోపాల్, ఎంపీటీసీలు పారిజాతమోహన్, వెంకటేశం, ఉపసర్పంచ్ అంబాలుకేశవులు, వెంకటేశం పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సీతారాములు

రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

భువనగిరి : రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని రెడ్‌క్రాస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కోటిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్ క్రాస్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యులు మహేందర్‌రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, షేక్ హమీద్, సత్యానంద్, మంగేష్, శివ, నవీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. త్వరలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

దేవానాయక్ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలోని శ్రీ దేవానాయక్ స్వామి దేవాలయ హుండీని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 1,95,116ల నగదు 10తులాల వెండి వచ్చినట్లు దేవాలయ అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: యూత్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడిగా దేపా ప్రవీణ్ రెడ్డిని, పట్టణ శాఖ అధ్యక్షుడిగా చిలివేరు జున్నులకు బుధవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సతీష్, నాయకులు బుజ్జి, బాలకృష్ణ, యాదయ్య, అక్బర్ ఆలీ, నరసింహ, సత్యనారాయణ, చంద్రారెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కమిటీ..

భువనగిరి : ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా నీల కిరణ్‌కుమార్, అధ్యక్షుడిగా గోట్టం ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గడ్డమీది చంద్రయ్య,నాగరాజు, తిరుపతి, ప్రధాన కార్యదర్శులుగా రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నైట్ హాల్ట్ బస్ పునరుద్ధరణపై హర్షం

మోత్కూరు : నల్లగొండ – మోత్కూరు నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించిన సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం కండక్టర్, డ్రైవర్లకు స్వీట్లు తినిపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, కూసంపల్లి సతీష్, లాతినేని సోమేశ్వర్, ఆమనగంటి సాయికుమార్, నర్సింహ, సైదులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రామన్నపేట : మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామం శివారులోని మూసీనది నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

మొక్కలు నాటాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కౌన్సిలర్ సామల మల్లారెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో బుధవారం ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు తంతరపల్లి రమేశ్‌గౌడ్, కార్యదర్శి తంతరపల్లి కిరణ్, నాయకులు బండి మహేశ్, తంతరపల్లి శ్రీనివాస్, తంతరపల్లి బాలరాజు, చెరుకు రాకేశ్ పాల్గొన్నారు.

ఆర్డీఓకు సన్మానం

భువనగిరి : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓ అమరేందర్‌ను రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మందడి ఉపేందర్‌రెడ్డి, డీటీ భగత్, సిద్ధార్థకుమార్‌రెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, మహేష్, యాదగిరి, మల్లేష్, అశోక్, శ్రీనివాస్, వెంకటేషం పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

వలిగొండ : మండలంలోని లోతుకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలు శారీరక మానసిక ఎదుగుదల, తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బృందం ప్రతినిధి భార్గవి, నిఖిత, మనీషా, శివరంజనీ, అంగన్వాడీ టీచర్ రాచకొండ విజయ పాల్గొన్నారు.

జీవ ఎరువులు వాడాలి

రాజాపేట : భూసారం కోసం జీవన ఎరువులు వాడాలని మదర్‌డెయిరీ డైరెక్టర్ సీహెచ్ వెంకట్‌రాంరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నారాయణలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో పాస్ఫరస్ సాల్వెబుల్ బ్యాక్టీరియా ప్యాకెట్లను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సిందల వెంకటేశం, బాలనర్సయ్య పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఈ నెల 7న తిరుపతిలో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను పట్టణ కేంద్రంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్సింహ, సంబేశ్, లక్ష్మీనారాయణ, గాజుల క్రాంతి కుమార్, అశోక చారి, కూర శివ కుమార్, వినోద్, మల్లేష్, భిక్షపతి పాల్గొన్నారు.